


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

01 మంగళవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3

## కోదాడ పట్టణ బంద్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు



**కోదాడ – ఆగస్టు 31 (సత్యనిష్ట) :** గత మూడు దశాబ్దాలుగా ఎవరికీ ఎలాంటి ఆటంకం కలిగించ కుండా, చిరు వ్యాపార మైన పాన్ డబ్బా నడుపు కుంటూ జీవనం సాగిస్తున్న నిరు పేద మహిళ గంధం కనకమ్మ పై కోదాడ టౌన్ సీఐ (ఇన్స్పెక్టర్) ప్రదర్శించిన పాశవిక దాష్టీకాన్ని, దుశ్చర్యల ను తీవ్రంగా ఖండిస్తూ, అధికార బలంతో సామాన్య, నిరుపేద మహిళ పై అమానుషంగా వ్యవహరించిన సదరు సీఐని తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, బాధిత మహిళ కు న్యాయం చేయాలని, కనకమ్మ కు అండగా నిలబడి, మానవత్వాన్ని చాటు కునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన "కోదాడ పట్టణ బంద్ " కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కోదాడ పట్టణ, నియోజకవర్గ ప్రజలు, మేధావులు, పుర ప్రముఖులు, వర్తక – వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, వీధి వ్యాపారస్తు లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ పరచిన కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.

# బీఆర్ఎస్‌లో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలి

- **తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పు**
- **రేవంత్‌రెడ్డి ని గద్దె దించి కేసీఆర్‌ను సీఎం ను చేస్తాము**
- **ఎల్బీనగర్ వికలాంగుల సమర శంఖారావం సభ**
- **హాజరైన మాజీమంత్రి హరీష్‌రావు**
- **భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**




**హైదరాబాద్– ఆగస్టు 31 (సత్య నిష్ఠ )** బీఆర్ఎస్‌లో వికలాంగుల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పు తీసుకువచ్చి, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు సోమవారం ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వికలాంగుల సమర శంఖారావం సభలో మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో గిద్దె రాజేష్ ఈ సంచలన ప్రకటన చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలను పరిష్కరించకుండా అడుగడుగునా వివక్ష ప్రదర్శిస్తుందని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం లోకి వస్తే వికలాంగుల పెన్షన్‌ను అదే నెల నుంచి 6,000కు పెంచుతామని, రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖ కొనసాగించడంతోపాటు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను వేయించుకొని వికలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్న వికలాంగులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని కెసిఆర్ పాలనలో ఆయన ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ప్రధమ ప్రాధాన్యతను ఇచ్చి అప్పుడున్న 500 వికలాంగుల పెన్షన్ అడగకముందే నాలుగు వేల 16 రూపాయలకు పెంచి వికలాంగులు సకలాంగులతో సమానంగా బతికేలా తోడ్పాటు అందిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం గద్దెనెక్కిన నాటి నుంచి వికలాంగుల సమాజాన్ని మోసం చేస్తూ అన్ని సంక్షేమ పథకాల లోను వివక్ష ప్రదర్శిస్తూ వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ముఖ్యంగా ఈ వికలాంగుల సమర శంఖారావ సభకు విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావు గారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో చర్చించి బీఆర్ఎస్ పార్టీ లో ప్రత్యేక వికలాంగుల విభాగం ఏర్పాటుకు కృషి చేస్తే తెలంగా ణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి కెసిఆర్‌ను ముఖ్యమ ంత్రిగా గద్దెనెక్కిచ్చే బాధ్యతను తమ వికలాంగుల సమాజమే చూసుకుంటుం దని సంచలన ప్రకటన చేసిన గిద్దె రాజేష్ తెలంగాణలో త్వరలో జరగబో యే శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోను BRS పార్టీ తరఫున తెలంగా ణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఆంధ్ర పాలకులు 100 కేసులు పెట్టిన అధైర్య పడకుండా వైకల్యాని సైతం లెక్కచేయకుండా పోరాడిన కాకతీ య యూనివర్సిటీ విద్యార్థి మాజీ వికలా ంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి గారికి అవకాశం కల్పించాలని మాజీ మంత్రులు హరీష్‌రావు సబితా ఇంద్రా రెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు విజ్ఞప్తి చేసి వికలాంగుల సమాజం హక్కు లు సాధించకపోవడం కోసం ఐకమత్యం తో పోరాడాలని పిలుపునిచ్చి అన్ని సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలోపార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వికలాంగుల సంఘాల ప్రతినిధులు పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావతు మహేష్ నాయక్ జవాబు ఛానల్ అధినేత నల్గొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి పోర్టల్‌లో అర్జీలను నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్**



సూర్యాపేట (సత్యనిష్ఠస్టేట్ బ్యూరో గౌస్)

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్ట ల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, . ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 36 దరఖాస్తులు, డి పి ఓ 7, మున్సిపాలిటీ 5 , డిఎంహెచ్వో 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## నవంబర్ నెలలో ఖాళీ కానున్న గవర్నర్ కోట మూడు ఎమ్మెల్సీ స్థానాలు



- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్నకు అవకాశం కల్పించాలి**

**హైదరాబాద్–ఆగస్టు 31(సత్య నిష్ఠ):**గత 30 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి,ఎంఐఎం పార్టీలు సహకరించాలనీ తెలంగాణ బీసీ సంఘాల విజ్ఞప్తి చేశారు.

## తమిళనాడు సీఎం విజయ్ ను కలిసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి



**చెన్నై–ఆగస్టు 31 (సత్య నిష్ఠ ):**చెన్నైలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టడీ టూర్ లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు.పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత తమిళనాడు సీఎం విజయ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అంశాలపై సీఎం విజయ్ తో చర్చించిన ఎంపీ చామల కిరణ్ రెడ్డి.

## కాగీత రామచంద్రపురంలో, ముత్యాలమ్మ జాతర

### బోనాలంటేనే కోళ్ల పుంజులు మేకపోతుల మొక్కు బడులు



**కోదాడ – ఆగస్టు 31 (సత్యనిష్ట):** తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. అదే సంప్రదాయ వైభవాన్ని కొనసాగిస్తూ కాగీత రామ చంద్రాపురం లో నిర్వహించే ముత్యాలమ్మ తల్లి జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉత్సవాల కోసం ఏర్పాట్లు పండుగ వాతావరణం నెలకొననుంది. ముత్యాలమ్మ తల్లి అమ్మ వార్లను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ప్రతి ఏడాది ఈ అమ్మ వార్ల జాతరలను సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వ హించారు. రామచంద్రపురం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి బంధువులు తరలి వచ్చి అమ్మ వార్లను దర్శించు కుని మొక్కు బడులు చెల్లించు కున్నరు. బోనాలు సమర్పించడం, ప్రత్యేక పూజలు, మొక్కుబడులు చెల్లించుకోవడం వంటి సంప్రదాయ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు కొనసాగయి. కోళ్ల పుంజులు, మేక పోతుల మొక్కుబడులు ప్రత్యేక సంప్రదాయ బోనాల జాతరకు మరో ప్రత్యేకతగా మొక్కుబడుల సంప్రదాయం నిలుస్తోంది. పలువురు భక్తులు తమ కుటుంబ ఆచారాల ప్రకారం కోళ్ల పుంజులు, మేకపోతులను అమ్మవారి వద్దకు తీసుకు వచ్చి మొక్కులు చెల్లించు కుంటారు. ప్రతి ఇంటి ఆచారం, కుటుంబ విశ్వాసాలకు అనుగుణంగా భక్తులు అమ్మ వారిని కొలుస్తూ మొక్కుబడులు తీర్చుకుంటారు. దీంతో జాతర సమయంలో కోళ్ల పుంజులు, మేక పోతులతో వచ్చే భక్తులు, బోనాలు సమర్పించే మహిళలు, సంప్రదాయ పూజలు, జాతర కార్యక్రమాల తో ప్రత్యేక మైన పండుగ సందడి నెలకొననుంది. మొక్కుబడులు, సంప్రదాయ ఆచారాల కారణంగా ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరిగింది.

## రైతులకు నానో యూరియా నానో డీఏపీ వాడకంపై ఏ. ఓ హర్షిత గారు అవగాహన కల్పించారు





సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్:తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కొంపెల్లి రోడ్డుకి బుర్రి మోహన్ రెడ్డి అనే రైతుకు నానో యూరియా నానో డిఎపి స్ప్రేను చే పించడం జరిగింది. నానో యూరియా నానో డీఎపి ని వాడటం వల్ల ఉపయెగాలు మొక్కలకు కావలసిన నతజని డైరెక్ట్ గా తీసుకోవడం వలన పంటలకు ఎంత మోతాదులో యూరియా డి ఏ పి కావాలో అంత మోతాదులో మాత్రమే మొక్కలు తీసుకోవడం వలన మొక్కలకు లాభాలు జరుగుతాయి అధికమమొతాదిలో ఉన్న 45 కేజీల యూరియా బస్తాలను వాడవలసిన అవసరం కూడా చాలా తగ్గుతుంది పంటలకు చీడపీడల నుంచి కూడా బెరద తగ్గుతుంది.అని రైతులకు వ్యవసాయ అధికారి హర్షిత గారు తెలిపారు

## సునంద రైస్ మిల్లు రీ ఓపెనింగ్‌కి పర్మిషన్ ఇస్తే ప్రజా ఉద్యమం తప్పదు

**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్**

సునంద రైస్ మిల్లు రి ఓపింగ్ పర్మిషన్ ఇస్తే ప్రజా ఉద్యమం తప్పదు అని ఎమ్ ఆర్ పీస్ మండల అధ్యక్షులు రవి పిలుపునిచ్చారు సోమవారం గ్రీవెన్స్ డే లో సంబంధిత అధికారికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభుత్వానికి, ప్రజలకి అన్ని విధాలుగా నష్టపరిచిన సునంద రైస్ మిల్లుకు ఎట్టి పరిస్థితుల్లో రీ ఓపెనింగ్ కి పర్మిషన్ ఇవ్వకూడదని ప్రభుత్వానికి 22 కోట్లు నష్టం కలిగించడలో, నిజమైన రిమాండ్ కింద అరెస్టయి రావడం మరి యు గ్రామ ప్రజలకు కూడా నష్ట కలిగిస్తూ వస్తున్నది అని,ఎలాంటి పర్మిషన్స్ లేకుండా, చట్టానికి, నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇన్ని సంవత్సరాలు నడిచినటు వంటి సునంద రైస్ మిల్ తక్షణమే,



బ్లాక్లిస్టులో పెట్టి రీఓపెనింగ్ చేయకుండా పూర్తిగా మిల్లును అక్కడి నుంచి తొలగించాలని కోరడం జరిగింది. ప్రజా ఉద్యమం కూడా తప్పదని ,సివిల్ సప్లై వారిని మోసం చేసి ,ఎఏతీ బియ్యం, నిధుల దుర్వినియోగం జరగడం ఇదంతా సివిల్ సప్లై మినిస్టర్ ఉన్న మన హుజూర్నగర్ నియోజకవర్గంలో జరగడం బాధాకరమని, తక్షణమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి సదరు మిల్లుపై చట్టపర చర్యలు తీసుకొని, అక్కడి నుండి పూర్తిగా తొలగించాలని పత్రికా ప్రకటన ద్వారా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎతీజూం గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, మాచర్ల కనకయ్య, పిట్ట అశోక్,ఎమ్మార్పీఎస్మండల ఉపాధ్యక్షులు దూర వినోద్, పిట్ట నాగార్జు న, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, కుర్రి వెంకన్న, పిట్ట నరసయ్య,అమరారపు మహేష్,అమరారపు రవి మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

**కోదాడ – ఆగస్టు 31 (సత్యనిష్ట)**

మారుతున్న కాలానికి అను గుణంగా ప్రస్తుత రోజులలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని నడిగూడెం మండలం తహసీల్దార్ లావూరి మంగ కోరారు. సోమవారం నడిగూడెంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయంతో భూసారం పూర్తిగా దెబ్బతిన్నదని, మళ్లీ భూసారం పెరగాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం రైతులు తమ కున్న వ్యవసాయ భూమిలో కనీసం ఒక అర, లేదా ఎకరంలో కనీసం ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు తమ ఇళ్లల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో కూరగాయలను సాగు చేసు కోవాలన్నారు. భూసారం పెరగాలంటే పశువుల పెంట, జీవామృతం, ఘన జీవామృతం, పచ్చి రొట్ట ఎరువుల ను వాడాలన్నారు. అలాగే చీడ పీడల నివారణ కోసం మనకు అందుబాటు లో లభించే ఆవు మూత్రం ఆవు పేడ ద్రావణం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు కషాయం, లొట్ట పీస్ ఆకు కషాయం తదితర ద్రావణాల ను తయారు చేసు కొని పిచి కారి చేయాలన్నారు. దీంతో చీడ పీడలు సమర్ధ వంతంగా నివారించ బడ తాయన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం మార్గమన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతు లకు, విద్యార్థుల కు అవగాహన






కల్పిస్తున్న గోపయ్య ను అభినందించారు. అనంతరం ఎం పి డి ఓ మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం పై చేస్తున్న రైతు చైతన్య కార్యక్రమాన్ని అభినందించారు. నడిగూడెం కు చెందిన రైతులు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గ్రామం లో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులతో ప్రదర్శనతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, సేవ్ సాయిల్, లాంటి పలు నినాదాలతో నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులను, రైతులను ఆకట్టు కున్నది. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవ హారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తామని, వ్యవసాయ భూమి లేకుంటే ఇళ్లల్లో కూరగాయలు పెంచు కుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావూరి మల్సూర్, మండల వ్యవసాయ అధికారి గోలి మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు లావణ్య, రెమిడాల దుర్గ ప్రసాద్, శ్రీనివాసరావు, ఆదర్శ రైతు కన్నెబోయిన రామారావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయు లు హైమావతి, భాగ్యలక్ష్మి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )విద్యార్థులు పాల్గొన్నారు.

# పండగ సాయన్న" విగ్రహ ప్రతిష్ఠాపనకు అనువైన స్థలం కేటాయించాలి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్**

**నల్లగొండ-ఆగస్టు 31 (సత్య నిష్ఠ )**

నిరుపేదల రక్షణ కోసం, అన్యాయాలపై పోరాడి బహు జనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ అయినటువంటి పండగ సాయన్న ముదిరాజ్, గారి జయంతి మరియు వర్ధంతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి జీవో ఎంఎస్ నెంబర్ 84/PSCM/2026 ప్రకటించడాన్ని యావత్ తెలంగాణ ముదిరాజ్ సమాజం హర్షిస్తుంది అందు లో భాగంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుండి హైదరాబా ద్ బైపాస్ మరియు నల్గొండ బస్టాండ్ నుండి క్లాక్ టవర్ వరకు ఈ యొక్క మహనీయుని విగ్రహాన్ని స్థాపించడానికి



స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా పక్షాన కలెక్టర్ ను కోరడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ అనువైన స్థలం సూచించేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ ముదిరాజ్, చెన మోని రాములు ముదిరాజ్, దుద్దు కృష్ణమూర్తి ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, కొరివి శంకర్ ముదిరాజ్, దోటి శ్రీను ముదిరాజ్ , బైరగోని శంకర్ ముదిరాజ్, పిట్టల నాగన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంపాటి శ్రీనివాస్‌కి ఘన సన్మానం



- **కష్టపడి పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు: గుండెపంగు రమేష్**

**కోదాడ - ఆగస్టు 31 (సత్యనిష్ఠ):** సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంపాటి శ్రీనివాస్‌కు సోమవారం కోదాడ పట్టణం లోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండెపంగు రమేష్ గుండెకు హత్తుకొని ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సుదీర్ఘకాలంగా విశేష సేవలందించిన కాంపాటి శ్రీనివాస్ సేవలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బాధితుల కు చట్ట ప్రకారం సకాలంలో న్యాయం జరిగేలా, పునరావాస చర్యలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలలో అవినీతికి తావు లేకుండా కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, బార్ అసోసి యేషన్ నాయకుడు గాలి శ్రీనివాస్ నాయుడు, పాస్టర్ యెషయా, నాయకు లు ఖాజా గౌడ్, ఎస్కే మునీర్, పిడతల శ్రీనివాస్, బరపటి కోటేశ్వరరావు, పాలడుగు సంజీవ్, గంధం జాని, కాంపాటి రామకృష్ణ, గజ్జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాహ్నవి మృతి పై జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్కు ఫిర్యాదు చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్

**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులుగుట్ట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల ఆదివాసి విద్యార్థిని తెల్లం జాహ్నవి తీవ్ర అస్వస్థతకు గురై తగిన వైద్యం అందక దారుణంగా మృతి చెందడంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పర్యవేక్షణ లోపం మరియు అధికారిక నిర్లక్ష్యానికి బాధ్యులైన గురుకుల ప్రిన్సిపాల్ వి. రాధిక పద్మశ్రీ, పాఠశాల యాజమాన్యం మరియు ప్రథమ చికిత్సలో నిర్లక్ష్యం వహించిన కోతులుగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య అధికారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన ఘటనపై ఇప్పటికే జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎన్ సి ఎస్టీ కి డైరీ చీఫ్: 76923/ఐ ఎన్ /2026 ద్వారా అధికారికంగా పిర్యాదు చేయడమే కాకుండా, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు కూడా పిజిఆర్ఎస్ ద్వారా రాతపూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థిని జాహ్నవి శు క్ర,శని, ఆదివారాల్లో తీవ్ర జ్వరం, వాంతులు మరియు కడుపునొప్పితో అల్లలాడుతున్నా ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది ప్రాథమిక



| Diary Details | |
|---|---|
| Diary No | 76923/IN/2026 |
| Status | Offline Registered |
| Registration Date | 31/08/2026 |

Action Taken (Attachment)

No Record Available

Complaint

| | | | |
|---|---|---|---|
| Diary No | | | |
| Language | | Mode | |
| Received Date | | Complaint Date | |

Victim

Complainant

Complainant Details of Main Case

| | | | |
|---|---|---|---|
| Name | Kunja Srinu | | |
| Address | State General Secretary, Adivasi Samkshema Parishad, Chennampeta Village, Yatapaka post and Mandal Polavaram District,AP, pin 533352 | | |
| District | POLAVARAM | State | Andhra Pradesh ( 533352 ) |

Complainant Details of Linked Case

| | | | |
|---|---|---|---|
| Name | | | |
| Address | | | |
| District | | State | |

Incident

| | | | |
|---|---|---|---|
| Incident Place | Government Tribal Welfare Gurukulam School, Kotulagutta, Kunavaram Mandal, Polavaram District, Andhra Pradesh. | Incident Date | 30/08/2026 |
| Incident Category | Atrocity | | |
| Incident District | POLAVARAM | Incident State | Andhra Pradesh |
| Incident Details | Untimely death of 13-year-old Adivasi student Tellam Jahnavi (Class 7) due to institutional failure and criminal negligence by Principal V. Radhika Padmasree and school staff at GTW Gurukulam School, Kotulagutta. Jahnavi suffered severe fever and abdominal pain, but the administration failed to provide timely medical care, failed to arrange emergency transport, and delayed informing the parents. Supervisory medical negligence also occurred at Kotulagutta CHC where she was discharged after basic treatment without proper diagnostics, leading to rapid health collapse and her death en route to Khammam hospital. | | |

అత్యవసర చికిత్స అందించకపోవడం, సమయానికి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం క్షమించరాని నేరమని కుంజా శ్రీను ఆరోపించారు. కోతులుగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రాథమిక పరీక్షలు మాత్రమే చేసి, సరైన డయాగ్నోస్టిక్స్ చేయకుండా చిన్నారిని తిరిగి హాస్టల్‌కు పంపడం వల్ల ప్రాణాంతకమైన జాప్యం జరిగిందని, ఆపై భద్రాచలం, ఖమ్మం ఆసుపత్రులకు తరలించే మార్గమధ్యంలోనే పాప కన్నుమూసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి బాలిక మృతికి కారణమైన ప్రిన్సిపాల్ వి. రాధిక పద్మశ్రీ ని తక్షణమే ఉద్యోగం నుండి సస్పెండ్



చేసి, బి ఎం ఎస్ చట్టాలు మరియు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ ఎస్టీ కమిషన్ ఆర్టికల్ 338ఎ కింద పోలవరం జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఒ లకు సమన్లు జారీ చేయాలని తమ ఫిర్యాదులో కోరినట్లు తెలిపిన కుంజా శ్రీను, మృతురాలి కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఐటిడిఏ నుండి రూ. 2 లక్షల తక్షణ సాయం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని గిరిజన గురుకులాల్లో, ఆశ్రమ పాఠశాలలో 24 గంటల అత్యవసర రవాణా, నిరంతర వైద్య పర్యవేక్షణ వ్యవస్థలను వెంటనే పునరుద్ధరించాలని, లేని పక్షంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడితో సహా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణికి ఘన సన్మానం

- **వివిధ ప్రజా, కుల సంఘాల నాయకుల మర్యాదపూర్వక భేటీ**



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి కే. లతను సోమవారం వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారిణి కే. లతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అర్హులైన ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సామాజిక వర్గాల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్-- ఎంఎస్‌పీ జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, దళిత సామాజిక నాయకులు, పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్, నాయి బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## కొల్లుప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ అభినందన సభ

**ప్రమీల సేవలు ప్రశంసనియం. ఎంఇఓ వనం సత్య నారాయణ**



**కోదాడ - ఆగస్టు 31 (సత్యనిష్ఠ):** విద్యా రంగానికి కొల్లు ప్రమీల వెంకట్రావ్ సేవలు ప్రశంస నీయం అని నడిగూడెం ఎంఇఓ వనం సత్యనారాయణ అన్నారు. సోమవారం నడిగూడెం మండలం రత్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన విద్యా రంగంలో సుమారు నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయు రాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, జి శారద అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమీల విద్యా బోధన తో పాటు పాఠశాల లో మౌళిక వసతుల కల్పన కు, పేద విద్యార్థుల కు అందించిన సహాయాన్ని ఆయన అభి నందించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి కి ఆమె చేసిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి ని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో నిర్వహించిన ప్రమీల వెంకట్రావు సేవలు ఆదర్శ ప్రాయమని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయు రాలు జి.శారద మాట్లాడుతూ ప్రమీల వెంకట్రావు తో కలిసి పని చేసిన అనుభవం ఎంతో విలువైన దని, ఆమె క్రమ శిక్షణ, సేవా దృక్పథం, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఇతర ఉపాధ్యాయు లకు స్ఫూర్తిదాయక మని అన్నారు. కోదాడ మండలం లో ఆమె పని చేసిన ప్రతి పాఠశాల లో అంకిత భావం తో పని చేస్తూ వందలాది మంది విద్యార్థుల ను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దరని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ జి.పద్మావతి, సీఆర్పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మండల వార్డు సభ్యుల అధ్యక్షులు మిరియాల శ్రీను, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావు ను శాలువాల తో సత్కరించి, జ్ఞాపికలు అంద జేసి ఘనంగా వీడ్కోలు పలికారు.


## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా సతీష్ కుమార్

- **కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**నలగొండ-ఆగస్టు 31 (సత్య నిష్ఠ):** చిట్యాల బీజేవైఎం నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కంబాలపల్లి సతీష్ కుమార్ యాదవ్ చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరికంటి మొగులయ్య బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ బిజెపి ఎస్సి మోర్చా నాయకులు ఎస్సి మోర్చా రాష్ట్ర అధికారం ప్రతినిది రుద్రవరం లింగ స్వామి ,మాస శ్రీనివాస్, బీజేపీ సీనియర్ కన్నె బోయిన మహాలింగం, బీసీ మోర్చా జిల్లా ఉపా అధ్యక్షులు గంజి గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ మెబర్ కూరెళ్ల శ్రీను ,జిల్లా కార్య వర్గ సభ్యులు జయరావు, రామకిష్ట కూరెళ్ల శ్రీనివాస్, పల్లె వెంక్కన, కాంచర్ల శంకర్ రెడ్డి, బీజేపీ బీజేవైఎం రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలమ్మ సంతాప సభలో పాల్గొన్న జాజుల లింగం గౌడ్



**నల్లగొండ- ఆగస్టు 31( సత్య నిష్ట ప్రతినిధి):** నకిరేకల్ నియోజకవర్గం చందంపల్లి గ్రామంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు పాలడుగు శ్రీనివాస్ వాళ్ల అమ్మ పాలడుగు బాలమ్మ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ బొల్లెపల్లి స్వామి నామ సైదులు రావుల పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్టర్న్ వర్సిటీ క్యాంపస్



**హైదరాబాద్-ఆగస్టు 31(సత్య నిష్ఠ):** రాజధాని హైదరాబాద్‌ను భారతదేశంలోనే అతిపెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలను.. భాగస్వామ్యులు, ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ద్వారా హైదరాబాద్‌కు తీసుకురావడానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఆగస్టు 19 నుంచి 29 వరకు యూకేలో, అలాగే అధికారుల బృందం అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనల్లో సాధించిన చరిత్రాత్మక పురోగతి, ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కుదిరిన కీలక ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ తదితర వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం సీఎం రేవంత్‌కు అందజేసింది. ఐటీ, పరిశ్రమలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, డిఫెన్స్ రంగాల్లో ఇప్పటికే ప్రపంచపటంలో ప్రత్యేక ముద్ర వేసిన హైదరాబాద్ నగరాన్ని.. ఇప్పుడు అంతర్జాతీయ విద్యా, నైపుణ్య రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ (బోస్టన్), యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లు భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని పేర్కొంది. ముఖ్యంగా నార్త్‌ఈస్టర్న్ వర్సిటీ తమ క్యాంపస్‌ను.. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసే అవకాశాలను ముమ్మరంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అలాగే.. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ , స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ సంస్థలతో చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడించింది. ఇక.. సీనియర్ ప్రభుత్వ, కార్పొరేట్ అధికారుల కోసం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ అంగీకరించినట్లు పేర్కొంది. ఈ అంతర్జాతీయ కోర్సులు వచ్చే నవంబర్ నుంచే ప్రారంభం కానున్నట్లు తెలిపింది.